విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 24, జనవరి -2025 4 పేజీలు

రెడ్ క్రాస్ చైర్మన్ గా వాకాటి విజయ్ కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ గా చామర్తి జనార్ధన్ రాజు

ఎన్నికైన చైర్మన్,వైస్ చైర్మన్ లను సభ్యులు అభినందించారు. చైర్మన్ పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేయడం వల్ల,కొంతమంది సభ్యులను తొలగించడం వల్ల ఈ ఎన్నిక జరిగిందని డిఆర్ఓ తెలిపారు.

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు రెడ్ క్రాస్ చైర్మన్ గా వాకాటి విజయ్ కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా చామర్తి జనార్ధన్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కలెక్టర్ ప్రతినిధిగా జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కం రావు ఎన్నిక కార్యక్రమం గురువారం ఆయన ఛాంబర్లో నిర్వహించారు. 9 మంది కమిటీ సభ్యులు హాజరయ్యారు. తొలుత రెడ్ క్రాస్ సెక్రటరీ మస్తానయ్య చైర్మన్ ,వైస్ చైర్మన్ పేర్లను ప్రతిపాదించవలసిందిగా. సభ్యులను కోరారు.చైర్మన్ పదవికి వాకాటి విజయ్ కుమార్ రెడ్డి పేరును గునుపాటి ప్రసాద్ రెడ్డి ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అలాగే వైస్ చైర్మన్ పదవికి చామర్తి జనార్ధన్ రాజు పేరు ను కలిగిరి శ్రీహరి ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.ప్రస్తుతం ట్రజరర్ గా వ్యవహరిస్తున్న సురేష్ కుమార్ జైన్ ను కొనసాగించాలని సభ్యులు తీర్మానించారు. అనంతరం

అక్షర జ్ఞానం పెంచడమే 'ఉల్లాస్'లక్ష్యం - డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జిల్లాలో నిరక్షరాస్యులకు కనీస అక్షర జ్ఞానంనేర్పించి అక్షరాస్యులుగా మార్చడమే ఉల్లాస్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజకుమారి అన్నారు. గురువారం నెల్లూరు కలెక్టరేట్‌లోని డిఆర్‌డిఎ సమావేశ మందిరంలో ఉల్లాస్ కార్యక్రమం అమలుపై ఎండిపివోలు, డిఆర్‌డిఎ ఎపిఎంలకు వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఆర్‌డిఎ పిడి నాగరాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని పొదుపుసంఘాల్లో నిరక్షరాస్యులను గుర్తించి వారికి అభ్యసనా సామర్థ్యాలు మెరుగుపరిచి కనీస అక్షర జ్ఞానం బోధించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో అక్షర కేంద్రాలకు అభ్యాసకులందరూ క్రమంతప్పకుండా విచ్చేసి అక్షరాలు నేర్చుకునేలా చూడాలని డిఆర్‌డిఎ సిబ్బందిని కోరారు. ఎంపిడివోలు ఈ కేంద్రాలను సందర్శించి కార్యక్రమ పురోగతిని పరిశీలించి, అక్షరాస్యత పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా అక్షరాస్యతశాతం పెంచేందుకుఈ కార్యక్రమం ఎంతోదోహదపడు

కృష్ణపట్నంలో రిలయన్స్ అధినేత అనిల్ అంబానీ

విశాలాంధ్ర-ముత్తుకూరు : కృష్ణపట్నం గ్రామంలోని రిలయన్స్ ప్రాజెక్టు భూములను ఆ ప్రాజెక్టు అధినేత అనిల్ అంబానీ గురువారం ప్రాజెక్టుకు వచ్చి పరిశీలించారు. 2007లో రిలయన్స్ 4000 మెగావాట్లు అల్ట్రా మెగా థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికై కృష్ణపట్నం పంచాయతీ పరిధిలోని కృష్ణపట్నం, శంభుని తోపు, అయ్యవారప్ప కండ్రిగ గ్రామాల పరిధిలోని సుమారు 2006 ఎకరాల భూమిని ఎకరా ఏడు లక్షల 70 వేల వంతున ప్రాజెక్టుకు తీసుకున్నారు. ప్రాజెక్టు నిర్మాణం చేస్తామంటూ దామ మాత్రం పనులను చేసి భూముల చుట్టూ ప్రహరీ గోడ మాత్రమే నిర్మించారు. ప్రాజెక్టు నిర్మాణానికి రెండు గ్రామాలు అడ్డుగా ఉన్నాయన్న ఉద్దేశంతో శంభుని తోపు, అయ్యవారప్ప కండ్రిగ గ్రామాలను ముత్తుకూరుకు తరలించి అక్కడ పునరావాసం ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు నిర్మాణాన్ని మాత్రం చేపట్టకపోవడంతో ఆ భూములు మొత్తం కంప చెట్లు తిరిగి చిట్టడిగా మారిపోయింది. ప్రాజెక్టు నిర్మాణం జరగలేదు గనుక తమ భూములను తమకు ఇవ్వాలని తమకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని కృష్ణపట్నం గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌ను అప్పట్లో పలుమార్లు కలిశారు. అందుకు అప్పటి ప్రభుత్వాలు అంగీకరించకపోవడంతో కనీసం తమ పశువులను మేపుకునేందుకు అయినా అనుమతించాలని గ్రామస్తులు కోరడంతో పశువులు లోపలికి మేసి సాయంత్రం మరల ఇంటికి వచ్చే విధంగా అనుమతించారు. అప్పటినుండి సుమారు 16 సంవత్సరాల అయిన ఏ ఒక్క నిర్మాణం కూడా ప్రాజెక్టుల్లోని భూములలో చేపట్టలేదు.గత ప్రభుత్వ హయాంలో ఆ భూములలో హైడ్రోజన్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ నిర్మిస్తా మంటూ అప్పట్లో రిలయన్స్ అధికారులు చెప్పారని గ్రామస్తులు తెలిపారు. కృష్ణపట్నం భూములు రిలయన్స్ గ్రీన్ అమోనియా, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులో నెల కొల్పుతామని ప్రభుత్వానికి నివేదిక సమర్పించడంతో ఇటీవల ప్రాజెక్టులు భారీ యంత్రాలతో జంగిల్ క్లియరెన్స్ చేశారు. ఈ భూముల్లో గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని సర్వదా చర్చనీయాంశంగా మారింది.

ఈ కార్యక్రమంలో రిలయన్స్ ప్రాజెక్టు వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, సీఈవో రాజగోపాల్ , కృష్ణపట్నం రిలయన్స్ ప్రాజెక్టు హెడ్ ద్వారకానాథ్ , ప్రాజెక్ట్ సెక్యూరిటీ హెడ్ జి ఆర్ రెడ్డి కృష్ణపట్నం పోర్టు ప్రతినిధులు రాము,జాయింట్ కలెక్టర్ కార్తీక్, జిల్లా రెవిన్యూ అధికారి ఉదయ్ భాస్కర్, తాసిల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్, ఆర్ ఐ వెంకటేష్, మండల సర్వే యర్ అనురూప్, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.అనిల్ అంబానీ ప్రాజెక్టుకు వచ్చారని తెలిసి మీడియా ప్రతినిధులు ప్రాజెక్టుకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేయగా ప్రాజెక్టు గేటు వద్ద సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకొని మీడియాను అనుమతించకపోవడంతో పూర్తిస్థాయి సమాచారం అందలేదు.

గండిపాలెం ప్రాజెక్ట్ కుడి ఎడమ కాలువల పూడికలు తీసివేత

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని గండిపాలెం రిజర్వాయర్ కుడి ఎడమ కాలువల పూడిక తీసివేత పనులు గురువారం ప్రారంభమయ్యాయి. స్థానిక శాసన సభ్యులు కాకర్ల సురేష్ కృషి కృషితో ప్రాజెక్టులో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. నాటి వైసీపీ ప్రభుత్వంలో రైతాంగానికి చుక్క నీరు వదలక సాగు భూములన్నీ బీడు భూములుగా మారాయి. రైతాంగం కుదేలైంది. నాటి రాతను తిరగ రాస్తూ పరిపాలన దక్షుడిగా రైతు బిడ్డగా, రైతన్నల అభ్యున్నతి కోసం శ్రమిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గండిపాలెం రిజర్వాయర్ కుడి ఎడమ కాలువ పూడికతీత పనులకు 15 లక్షల నిధులు మంజూరు చేసి, ఇరిగేషన్ శాఖ అధికారుల పర్యవేక్షణలో కాలువల అధ్యక్షుల సమక్షంలో పనులను ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేస్తున్నారు. అడవిని తలపించే విధంగా కాలువలలో చెట్లు జంగిలాలతో నిండిపోయింది. అటువంటి పరిస్థితుల నుంచి జెసిపిల సహాయంతో పనులు నిర్విరామంగా జరుగుతున్నాయి.పూడికతీత పనులను పూర్తి చేసి 21 గ్రామాలకు సంబంధించిన నాలుగు వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు రైతుబిడ్డగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారు ప్రాజెక్టు నీటిమట్టం 21 అడుగులు ఉండగా దాని సామర్థ్యం 35 అడుగులు అందుచేత పూర్తిగా ఆయుకట్టుకు నీటిని వదలలేని పరిస్థితులు. వరప్రసాదిని గండిపాలెం రిజర్వాయర్‌ను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కృషి చేస్తున్నారు.గండిపాలెం రిజర్వాయర్ చైర్మన్ అడుసుమల్లి వెంకటసుబ్బయ్య కాలువల అధ్యక్షులు ధన్యవాదాలు తెలియజేసుకున్నారు.

రాజకీయాలు ఆపాదించి రెడ్ క్రాస్ ప్రతిష్టను దెబ్బతీశారు-ఎమ్మెల్సీ పర్వత రెడ్డిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిమీడియా సమావేశం నిర్వహిం చారు.ఎలాంటి వృత్తిలో ఉన్న, ఏ సేవా సేవా రంగంలో పనిచేస్తున్న.. కులం, మతం, వర్గ విభే దం లేకుండా ప్రతి ఒక్కరూ రెడ్ క్రాస్ ప్రాథమిక సభ్యత్వం తీసుకునేందుకు అర్హత ఉందన్నారు. అలాంటిది కలెక్టర్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని.. నా ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేశారు. అనేక రాష్ట్రాలు, జిల్లాల్లో రాజకీయ నాయకులు రెడ్ క్రాస్‌లో ఉంటూ సేవలందిస్తున్నారని తెలిపారు. అక్కడ ఎక్కడా లేనిది నెల్లూరు జిల్లాలోనే కలెక్టర్‌కి అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. జిల్లాలో అనేక పార్టీలకు సంబంధించిన వారు రెడ్‌క్రాస్‌లో ప్రాథమిక సభ్యులుగా కొనసాగు తున్నారని తెలిపారు.రెడ్ క్రాస్‌కు రాజకీయాలు ఆపాదించి తాను చైర్మన్ పదవికి రాజీనామా చేసేట్లు చేశారని. అలాగే మేనేజ్మెంట్ కమిటీలో కూడా ఉండకూడదని నిర్ణయాలు చేశారని.. వీటన్నిటికీ సర్దుకు పోయినప్పటికీ.. ఇప్పుడు రెడ్ క్రాస్ ప్రాథమిక సభ్యత్వాన్ని తీసివేయడం పై ప్రజలంతా నివ్వెరపోతున్నారని అన్నారు. నిజాయితీగా నిస్వార్థంగా సేవ చేస్తున్న నన్ను రెడ్ క్రాస్ ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించడం దుర్మార్గమన్నారు.రాజకీయ పార్టీలు మారినప్పుడల్లా ఇలా కక్ష సాధింపు ధోరణితో ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేయడం చేస్తే.. రెడ్ క్రాస్ లో సేవ చేయడానికి ఎవరు ముందుకు వస్తారని ప్రశ్నించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్ళమని చెప్పి ఈరోజు మా సభ్యత్వని రద్దు చేశారని ఇతర పార్టీలో ఉంటూ రెడ్ క్రాస్ లో ఉన్న వారికి ఈ నిబంధనలు వర్తించవు అని చెప్పడం దారుణమని అన్నారు ఇలాంటి తారతమ్యాలు తీసుకొచ్చి.. రెడ్ క్రాస్ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి నారాయణ తన దగ్గర పని చేస్తున్న వాళ్ళని రెడ్ క్రాస్ లో ఉన్నత స్థానాల్లోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.మేము వచ్చిన తర్వాత రెడ్ క్రాస్ ఎలా అభివృద్ధి చేశాము.. రెడ్ క్రాస్ లో ఎలాంటి సేవా కార్యక్రమాలు చేసేమో.. త్వరలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేసి వెల్లడిస్తామని తెలిపారు.దీనిపై న్యాయ పోరాటం చేస్తామని.. హక్కులను కాపాడుకుంటామని తెలిపారు.ఈ మీడియా సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నేతాజీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు నేత నారా లోకేష్ :టిడిపి

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు: నారా లోకేష్ కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారు.నారా లోకేష్ యువగళం తో ప్రజల్లో విశ్వాసాన్ని నింపారు.గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన విద్యా వ్యవస్థనునారా లోకేష్ గాడిలో పెడుతున్నారు. అని అందుకే నారా లోకేష్ జన్మదినాన్ని పండగల చేసుకున్నాం.అనిఎంఎల్ ఏసోమిరెడ్డి, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్,అజీజ్, నూడా చైర్మన్ కోటంరెడ్డిలు అన్నారు.నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిమాట్లాడూతు నారా లోకేష్ కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారు.ఎన్టీఆర్ మనవడిగా చంద్రబాబు తనయుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. నారా లోకేష్ యువగళంతో ప్రజల్లో విశ్వాసాన్నినింపారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నారు.చరిత్రలో ఎన్నడు లేని విధంగా లక్షల కోట్లు పెట్టుబడులు రాష్ట్రానికి తేవటంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.వారసత్వం పేరుతో వ్యవస్థలను తప్పుదోవ పట్టించకుండా ఒక సిస్టంతో ముందుకువెళుతున్ననాయకుడు నారా లోకేష్.నారా లోకేష్ రెడ్బుక్ తెరవాల్సిందే రాష్ట్రాన్నినరక కూపంలోకి నెట్టేసిన వారికి గుణపాఠం చెప్పాల్సిందే. అప్పుడే కార్యకర్తలు విశ్వాసం కలుగుతుంది రాష్ట్రం గాడిలో పడుతుంది దుర్మార్గులకు చరమగీతం పాడినట్లు అవుతుంది.అబ్దుల్ అజీజ్ రెడ్డిమాట్లాడూతునారా లోకేష్జన్మదినాన్నిపండుగలా చేసుకున్నాం. నారా లోకేష్ ను చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారు నారా లోకేష్ రాష్ట్రానికి అమూల్యమైననాయకుడిలామారబోతున్నారు.నాయకుడిగా మారాలంటే ప్రజల గుండెచప్పుడు వినాలి యువగళంతో వేల కిలో మీటర్లుతిరిగి ప్రజల కష్టాలుతెలుసుకున్నారు. ఒకఅనుభవమైన లెజెండ్లీడర్ నాయకత్వంలో నారా లోకేష్ పని చేస్తున్నారు. చంద్రబాబు రాష్ట్రానికి యువ నాయకులను అందిస్తున్నారు జీవితకాలం ఆయనేఉండాలన్న ఆలోచనకలిగినవారుకాదుఅన్నారు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడూతు యువగళంతో నారా లోకేష్ సత్తాచాటారు.నారాలోకేష్ ను హెూప్ ఆఫ్ ది ఆంధ్ర ప్రదేశ్ గా ప్రజలు భావిస్తున్నారు.గతంలో నారా లోకేష్ మంత్రిగా ఉన్నప్పుడు అనేకఅవార్డులుఆయననువరించాయి.తిరిగి అదే స్థాయిలో లోకేష్ పనిచేస్తున్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలవ బోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలుకంభం విజయరామి రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి,డాక్టర్ జెడ్ శివప్రసాద్, టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్షర జ్ఞానం పెంచడమే 'ఉల్లాస్'లక్ష్యం - డీఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

తుందని, అందరూ సమన్వయంతో పనిచేసిఈ కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని ఆమె కోరారు. వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ ఎస్.మహ్మద్ ఆజాద్ మాట్లాడుతూ జిల్లాలో పొదుపుసంఘాల్లోని 19178 మంది నిరక్షరాస్యులను గుర్తించివారికి ప్రత్యేకంగా రూపొందించిన పాఠ్య పుస్తకాలు,వీడియో పాఠాల ఆధారంగా వారికి సులువుగా అర్థమయ్యేలా వాలంటీర్ టీచర్ల ద్వారా అక్షరజ్ఞానం కల్పించనున్నట్లు చెప్పారు. వయోజనుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఈ కార్యక్రమంఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం వయోజన విద్యకు సంబం ధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ శిక్షణకార్యక్రమంలో వయో జనవిద్య డిప్యూటీ డైరెక్టర్ ఎస్ మహ్మద్ ఆజాద్, శిక్షకులు శైలజ, మస్తాన్‌రెడ్డి, నారాయణరావు, రాజా,ఎంపిడివోలు పాల్గొన్నారు.

రహదారి భద్రతా నియమాలను పాటించండి. సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ప్రజలు రహదారి భద్రతా నియమాలు, నిబంధనలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ పాటించి ప్రమాదాలు అరికట్టాలని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ప్రజలకు తెలియజేశారు.గురువారం 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా వాక్ థాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టివిఎన్ లక్ష్మీ తెలియజేశారు. ఈ కార్యక్రమమును కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమని శ్రీ పూజ పచ్చజెండా ఊపి వాక్ దాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం కందుకూరు సబ్ కలెక్టర్ ఆఫీస్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ గవర్నమెంట్ హాస్పిటల్ వరకు నిర్వహించి ఎన్టీఆర్ సర్కిల్‌లో విద్యార్థిని విద్యార్థులు మానవహారంగా ఏర్పడి జాతీయ రహదారి భద్రత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రతా నియమాలు నిబంధనలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ పాటించి ప్రమాదాలు అరికట్టాలని కందుకూరు ప్రజలకు తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని అలాగే కారు నడిపేవారు తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని అవగాహన కల్పించారు. ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టివిఎన్ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను పాటించాలని ప్రమాదరహిత సమాజాన్ని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు మోటార్ వాహనముల తనిఖీ అధికారి సిహెచ్ రాంబాబు, కావలి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.లక్ష్మీబాయి,రవాణా శాఖ సిబ్బంది, వివేక డిగ్రీ కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కందమూరులో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కందమూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి, 42కేజిల కేక్ ను టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కట్ చేసి నారా లోకేష్ కి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇబ్బందిపడుతున్న రోజుల్లో, వాళ్ళందరికీ రక్షణ కవచంగా నిలబడ్డ నాయకుడు నారా లోకేష్.టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి యువగళం పేరుతో రాష్ట్రమంతా పాదయాత్ర చేసి వైసిపి పార్టీని అంతమొందించి అధికారంలోకి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు శక్తి వంచన లేకుండా నారా లోకేష్ కృషి చేశారు. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. మరొకసారి మా యువనాయకులు మంత్రి నారా లోకేష్‌కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ, ఆ దేవుడి ఆశీస్సులతో వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు, మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన కోరుకుంటున్నాను. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పై కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, టిడిపి మండల కన్వీనర్ మముజుల ప్రదీప్, టిడిపి నాయకులు చిన్న పెంచల నాయుడు, పెద్ద పెంచల నాయుడు, ఉప సర్పంచ్ మధు, టిడిపి నాయకులు సింహాద్రి నాయుడు, సునీల్ నాయుడు, రామానాయుడు, ఈశ్వరయ్య, మహేష్ నాయుడు మరియు నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సభ్యుల ప్రాథమిక సభ్యత్వం తొలగించే అధికారం కలెక్టర్‌కు లేదు-మాజీ మంత్రి కాకాణి

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:నెల్లూరు జిల్లా కలెక్టర్ తన పరిధినిదాటి వ్యవహరించారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి. గురువారం నెల్లూరులోని జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నగర పార్టీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం, బిజెపి,జనసేనపార్టీకి సంబంధించినటువంటి నాయకులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నట్టే, కూటమి నేతల కనుసన్నలలో అధికారులు కూడా పనిచేయడం అనేక సందర్భాల్లో వివాదాస్పదం కావడం జరిగింది.దానికి పరాకాష్టగా సాక్షాత్తు జిల్లాకు పరిపాలన అధికారిగా వ్యవహరించేటువంటి జిల్లాకలెక్టర్ తీసుకుంటున్నటువంటి నిర్ణయాలు అత్యంత వివాదాస్పదంగా తయారయ్యాయి. తెలుగుదేశం పార్టీ వాళ్ళు చెప్పిన ప్రతి ఒక్కటి 24 గంటల్లోనే జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ద్వారా ఆర్డర్లు బయటకు వస్తున్నాయి.జిల్లా కలెక్టర్ స్థాయి పదవి నిర్వహిస్తున్నటువంటి అధికారి సమర్ధవంతంగా రాగద్వేషాలకు అతీతంగా పక్షపాతాలు లేకుండా వ్యవహరించాలి. రెడ్ క్రాస్ సంస్థలో సభ్యులుగా ఏ వృత్తి వారైనా సేవా దృక్పథంతో ప్రజలకు రెడ్ క్రాస్ సేవలు అందించవచ్చు. ఏనాడు రెడ్ క్రాస్ సంస్థలో రాజకీయం జోక్యం చేసుకోలేదు.పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అనేటువంటి వ్యక్తి శాసనమండలి సభ్యుడు కాకమునుపు నుండే సేవా దృక్పదంతో రెడ్ క్రాస్ చైర్మన్ బాధ్యతలు స్వీకరించి, నిధులు సమకూర్చి అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు, సొంత నిధులు ఖర్చు పెట్టి, కరోనా కాలంలో

అనేకమంది ప్రజలకు సేవలు అందించాడు. జిల్లా కలెక్టర్ ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, ఏకపక్షంగా, రెడ్ క్రాస్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి సానుభూతిపరుల ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించడం అన్యాయం.అంతర్జాతీయ సేవా సంస్థ అయిన రెడ్ క్రాస్ ఇచ్చిన గైడ్ లైన్స్ లో ఎక్కడా కూడా సభ్యుల ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేసే హక్కు జిల్లా కలెక్టర్‌కి లేదు.జిల్లాప్రజల అవసరాలను పట్టించుకోకుండా,మంత్రి నారాయణ స్వంత లాభం కోసం జిల్లా కలెక్టర్ పనిచేయడం దురదృష్టకరం.జిల్లా కలెక్టర్ తీసుకున్న నిర్ణయాలు రెడ్ క్రాస్ ద్వారా సేవ చేయాలనుకునే వారిని నిరుత్సాహపరిచే విధంగా ఉన్నారు. మేము న్యాయ పోరాటానికి సిద్ధ పడుతాం. జిల్లాలోని పేద ప్రజలకు సేవలందించే రెడ్‌క్రాస్ లాంటి సేవా సంస్థను తెలుగుదేశం పార్టీనీలి నీడల నుండికాపాడుకునేందుకు ప్రయత్నిస్తాం అన్నారు.

భూమిలేని రైతు కూలీల సామాజిక ఆర్థిక స్థితిపై అవగాహన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: వి ఎస్ యూ యన్ ఎస్ ఎస్ యూనిట్ - 3,4, సామాజిక సమరసట వేదిక సంయుక్తంగా భూమిలేని రైతు కూలీల సామాజిక ఆర్థిక స్థితిగతుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప కులపతి ఆచార్య ఎస్.విజయభాస్కరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందరూ కూడా మన దేశ జనాబాలో షుమార్ పది శాతం వున్న వారి సామాజిక ఆర్థిక స్థితిగతుల పై అవగాహన ఎంత అయినా ఉందని చెప్పారు. రైతు కూలీలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల గురించి అలాగే గ్రామీణ,అర్బన్ కూలీల మధ్య నెలకొన్న వత్యాసల గురించి విపులంగా వివరించారు. కే. పరిశురామయ్య రిటైర్డ్ ఐఏఎస్ భూమిలేని రైతు కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు తీసుకోవలసిన కొన్ని అంశాలు పై విపులంగా చర్చించారు. వ్యక్తిగతంగా తను చూసిన కొన్ని ప్రత్యేక సంగతులను ప్రస్తావిస్తు రైతు కూలీల బాధలను వివరించారు. వాలంటీర్లు రైతుకూలీలకు ఉపయోగపడే ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి యం.హనుమారెడ్డి అధ్యక్షత వహించగా డా.ఉదయ్ శంకర్ అల్లం కార్యనిర్వాహకులుగా వ్యవహరించారు. అలాగే, డా.కే.సునీత కోడూరు సత్యం, కే. కేశవులు వక్తలుగా అంశంపై వారి అభిప్రాయాలు పంచుకున్నారు. రైతుకూలీలు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల 11వ వార్షిక క్రీడా వేడుకల్లో ఎమ్మెల్యే "ఇంటూరి"

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :పట్టణంలోని పామూరు రోడ్‌లో బి ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ స్పోర్ట్స్ క్యాంపస్‌లో గురువారం 11వ వార్షికోత్సవ క్రీడా వేడుకలు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు మానసిక ఉల్లాసం,క్రీడలు ఎంతో ముఖ్యమని జిల్లా స్థాయిలో ఉన్నత విద్యాసంస్థల్లో ఒకటైన బి ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థలు మరింత ఎదగాలన్నారు. విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ మేము విద్యాసంస్థలను పెట్టింది ఆశ కోసం కాదని ఓ ఆశయం కోసమని, విద్యార్థుల కు మంచి విద్యను అందించడంతో పాటూ మానసిక ఉల్లాసం పెంపొందిం చడానికి కృషి చేస్తామన్నారు.అనంతరం ఎన్‌సిసి విద్యార్థులు చేసిన డ్రిల్ వీక్షకులను అలరించింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు,కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు,బి.నరేంద్ర బాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్,తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-జలదంకి : మండల కేంద్రమైన జలదంకి ఆర్టీసీ బస్టాండ్ వద్ద గురువారం టిడిపి యువనేత నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు పులుగుంట మధు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జలదంకి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు జి.వెంకట రమణయ్య, జనసేన మండల పార్టీ అధ్యక్షులు తోట మురళి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముడి కిషోర్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు తిరుమలరెడ్డి, ఎల్ ఆర్ అగ్రహారం సర్పంచ్ మంగళ తిరుమల, నాయకులు పూనూరు భాస్కర్ రెడ్డి, పచ్చా పెంచల నాయుడు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో ఘనంగా నారాలోకేష్ జన్మదినవేడుకలు

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలుమండల కేంద్రంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో గురువారం తెలుగుదేశంపార్టీ జాతీయప్రధాన కార్యదర్శి, రాష్ట్రఐటీశాఖ మంత్రి, నారాలోకేష్ 41వజన్మదిన వేడుకలను, ఆపార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావుఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి ఒకరికొకరు ఆనందోత్సాహాల మధ్య తినిపించుకున్నారు.ఎల్లవేళలా ప్రజాసేవకు అంకితమైన యువ నాయకుడు లోకేష్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు లేళ్లపల్లి సుధీర్, కోడూరు వెంకటేశ్వర్లురెడ్డి, యర్రం వెంకటేశ్వర్లురెడ్డి, చిలకపాటి వెంకటేశ్వర్లు, నాగరాజు, రంగయ్య హర్ష, సుబ్బారావు, పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మాంసం మార్కెట్‌ను పరిశుభ్రంగాఉంచండి : కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :వినియోగదారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మాంసం మార్కెట్లలో సూచించిన అన్ని ప్రమాణాలను పాటించాలని, ప్రాంగణాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ తెలియజేశారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 39 వ డివిజన్ చేపల మార్కెట్, మటన్ మార్కెట్ ప్రాంగణాలను కమిషనర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మార్కెట్లలో అవసరమైన మేరకు విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు ఇతర విద్యుత్ పరికరాలను ఏర్పాటు చేసి వ్యాపారస్తులకు, వినియోగదారులకు సౌలభ్యం కల్పించాలని సూచించారు. మార్కెట్ వ్యాపార సమయాల్లో ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా రద్దీని దృష్టిలో ఉంచుకొని రోడ్డు ఆక్రమణలకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని వార్డు ప్లానింగ్ సెక్రటరీలకు సూచించారు. దుకాణాల ముందు బోర్డులు, సూచికలు వంటి వాటిని రోడ్లను ఆక్రమిస్తూ ఏర్పాటు చేయకుండా దుకాణాల ప్రాంగణాల్లోనే ఉంచుకునేలా నిర్వాహకులను హెచ్చరించాలని తెలియజేశారు. ప్రతి ఒక్క వ్యాపారస్తుడు తప్పనిసరిగా నగరపాలక సంస్థ నుంచి ట్రేడ్ లైసెన్సులు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనధికారికంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను తొలగించడంతోపాటు నాటిన గుంజలను కూడా పూర్తిగా తొలగించేయాలని కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ యస్.ఈ.రామ్మోహన్ రావు,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ మదన్ మోహన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

కలెక్టర్ పర్యటన నేపథ్యంలో పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కావలి :ఈనెల 28న కావలిలో కలెక్టర్ పర్యటన నేపథ్యంలో ప్రారంభోత్సవం కానున్న పలు పనులను, కావలి పట్టణంలో ఉన్న పలు సమస్యలను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి గురువారం పరిశీలించారు. వెంగల రావు నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని తెలిపారు. కావలి కొత్త శివాలయం నుండి ఇందిరమ్మ కాలనీ, అక్కడ నుండి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి మీదుగా ముసునూరు కనెక్టివిటీ ని పరిశీలించారు. అనంతరం శిదిలావస్థ లో ఉన్న ఉర్దూ ఘర్, షాదీ ఖానా ను పరిశీలించారు. తీసుకోవలసిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వంటేరు వరదారెడ్డి పార్క్ ను పరిశీలించారు. పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు నడవడానికి వాకింగ్ ట్రాక్,బెంచీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం మినీ స్టేడియం పరిశీలించారు. 30 అడుగుల వెడల్పులో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, డిఈ సాయిరాం, టీపీవో వివేకానంద పాల్గొన్నారు.

ఘనంగా నారాలోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ :కందుకూరు అన్న క్యాంటీన్లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి, నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ముచ్చు శీనుల ఆధ్వర్యంలో అల్పాహారాన్ని ఉచితంగా అందజేశారు. అనంతరం కేకు కట్ చేసి, అల్పాహార విందులో వడ్డించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ ప్రసాద్, చుండూరి శ్రీను, చిలకపాటి మధు, బాలాజీ, షేక్ రఫీ, మాజీ కౌన్సిలర్ చదలవాడ కొండయ్య, అన్న క్యాంటీన్ పరిశీలకురాలు గుండవరపు లక్ష్మి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేతాజీచంద్రబోస్కినివాళులర్పించినఎమ్మెల్సీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : శ్రీ నేతాజీ హైస్కూల్లో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలకు హాజరైఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. పాఠశాలకరస్పాండెంట్ నేతాజీసుబ్బారెడ్డితో కలిసి మినీ బైపాస్ రోడ్ లో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పూలమాలవేసినివాళులర్పించారు.అనంతరం పాఠశాలల్లో జరిగిన సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడూతూ భారతదేశ స్వాతంత్రం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటాలను గురించి విద్యార్థులకు వివరించారు. సాయుధ దళాలకు వెళ్లేవారికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆదర్శమని పేర్కొన్నారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపిన బాటలో ప్రతి విద్యార్థి నడవాలని ఆయన సూచించారు.అనంతరం స్కూల్ విద్యర్డులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించివారిని అభినందించారుఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు,తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండల కార్యాలయ ప్రాంగణంలో గురువారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, యువగలం సృష్టికర్త, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలను మండల టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి,టిడిపి మండల సీనియర్ నాయకులు నల్లవడ్ల వేంకట్రమణా రెడ్డి ఆధ్వర్యంలో నాయకులతో కారైయకర్తలతో కెక్ ను కట్ చెసి ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దందొలు వేంకటేశ్వర రెడ్డి, నల్లవడ్ల వేంకట్రమణా రెడ్డి,సయ్యద్ సాయిద్,ఏదోటి కోటినాయుడు, డాక్టర్ గజరా వేణు గోపాల్,మూరం రెడ్డి మధుసూదన్ రెడ్డి, బోమ్మిరెడ్డి రవీంద్రారెడ్డి, ఏపూరు కృష్ణారెడ్డి, తేగ చర్ర సాంబశివారెడ్డి, చింత గుంట రాజా, టిడిపి మండల అధ్యక్షురాలు రమణమ్మ,తుమాయి సర్పంచ్ మోహన్, బోజ్జనపల్లి సర్పంచ్ నాగభూ షణం రెడ్డి,మండల టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వాయ పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ డియంహెచ్ఓ

విశాలాంధ్ర - కావలి రూరల్: కావలి మండల పరిధిలోని సర్వాయపాలెం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం కావలి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ టి బ్రిజిత సందర్శించారు. ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. హాస్పిటల్ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. కుష్టి వ్యాధి నిరోధక కార్యక్రమంలో భాగంగా ఆమె కుష్టి వ్యాధి నివారణపై డాక్టర్లకు కొన్ని సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 20వ తేదీ నుండి ఫిబ్రవరి మొదటి వారం వరకు కుష్టి వ్యాధి నివారణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్య సేవలు పొందుతున్న గ్రామాల్లో ఒక్క కుష్టి వ్యాధికి చెందిన వ్యాధిగ్రస్తులు లేరన్నారు. ప్రాథమిక డాక్టర్లు ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాలకు వెళ్లి కుష్టి వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తూ వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధురి, డాక్టర్ ప్రతిమ పాల్గొన్నారు.

యువగళంతో నారా లోకేష్ ప్రజల్లో విశ్వాసం

కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఉద్ఘాటన

విశాలాంధ్ర -కావలి : యువగళంతో నారా లోకేష్ ప్రజల్లో విశ్వాసాన్ని, ధైర్యాన్ని నింపారని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో లోకేష్ జన్మ దినవేడుకలను ఘనంగా, పండుగలా నిర్వహించారు. భారీ కేకును కట్ చేసి నాయకులు, కార్యకంలకు శాసనసభ్యులు తినిపించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించడానికి, ప్రజలకు భరోసా, నమ్మకం కల్పించడానికి నాడు లోకేష్ యువగళం కార్యక్రమం చేపట్టారని తెలిపారు. యువగళం పాదయాత్ర చేపట్టి వేల కిలోమీటర్లు తిరిగి ప్రజల కష్టాలు తెలుసుకున్నారని, వాటికి నేడు పరిష్కారం చూపుతున్నారన్నారు. కోటి సభ్యత్వాలు జరిగాయాంటే అది లోకేష్ కృషి అని తెలిపారు. సభ్యత్వాలు తీసుకున్న వారిలో ఎక్కువ మంది యువత ఉండటం లోకేష్ పై రాష్ట్రంలోని యువత పెట్టుకున్న ఆశలకు నిదర్శనమని తెలిపారు. లోకేష్ ను భావి ముఖ్యమంత్రిని చేసే విధంగా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేద్దామని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పోతుగంటి అలేఖ్య, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమం మండల కన్వీనర్ చింతన బోయిన బయన్న అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్పీ చైర్మన్ చంచల బాబు ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు చొరచూపాలన్నారు మొదటిగా స్థానిక బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల కమిటీ సభ్యులు కలివేల జ్యోతి మాజీ మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు మండల తెలుగు యువత అధ్యక్షులు సయ్యద్ సంధాని, తెదేపా నాయకులు సయ్యద్ సాజీల్ నల్లిపోవు నరసింహులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వరికుంటపాడులో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వరికుంటపాడు : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, యువ గలం సృష్టికర్త, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలు మండల కేంద్రం వరికుంటపాడులోని టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చంద్ర మధుసూదన్ రావు,ముజ్జే లక్ష్మీనారాయణ, రావెళ్ల నాగేంద్ర, చంద్ర వెంకయ్య, దేవన బోయిన మధు, పందిటి వెంకటనారాయణ, పందిటి వెంకట రామయ్య, వెంగమ్మ గారి శీను, జనసేన నాయకులు పటాన్ రసూల్, పోక మహేష్ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మర్రిపాడులో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -మర్రిపాడు : మండలం లోని గ్రామాల్లో రాష్ట్ర ఇటీ శాఖ మంత్రి నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. లోకేష్ పేరు మీదట ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మారంరెడ్డికి నివాళులర్పించిన కాకాణి

విశాలాంధ్ర- మనుబోలు : మండల కేంద్రమైన మనుబోలులో మారం రెడ్డి సాయి మోహన్ రెడ్డి మృతి చెందిన విషయం అందరికి తెలిసిందే, ఈ క్రమంలో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మారం రెడ్డి సాయి మోహన్ రెడ్డికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ్య జేశారు ఆయన వెంట మనుబోలు వైసీపీ నాయకులు మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, భాస్కర్ గౌడ్, మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, మనిమాల సాయి మోహన్‌రెడ్డి, దువ్వూరు సుధాకర్ రెడ్డి వున్నారు.

ఊటుకూరులో ఎల్‌పిఎస్ భూములపై విచా రణ

విశాలాంధ్ర-విడవలూరు: Ourselves పథకం కింద 90 మందికి ఒక్కొక్కరికి ఎకరా చొప్పున పట్టాలిచ్చారు. వీటిలో 15 మంది లబ్ధిదారులకు తమ భూమి ఎక్కడుందో తెలియదని సర్వే చేసి తమ పొలాలకు హద్దులు చూపాలని విజ్ఞప్తి చేశారు. కావలి ఆర్డీవో వంశీకృష్ణ లబ్ధి లబ్దిదారులతో మాట్లాడారు సమస్యను అడిగి తెలుసుకున్నారు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు ఇచ్చిన పొలాలలో ప్రస్తుతం ముళ్ళ చెట్లు ఉన్నాయని వాటిని తొలగించిన తర్వాత 15 మంది లబ్ధిదారులకు వారి పొలం సర్వే చేసి హద్దులు చూపాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.

పొక్కందులలో భరతమాత పూజ

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు ఖండ, సైదాపురం మండలం, పొక్కందుల గ్రామంలో దేవాలయం కమిటీ సభ్యులతో పెండింగ్ పనుల మీద సమావేశం, భరతమాత పూజ కార్యక్రమం నిర్వహించారు.ఆ పంచాయతీలో మత మార్పిడి మీద సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మం ప్రచారక్ గణపతి, జిల్లా మహిళా సమన్వయ ప్రముఖ్ రాఘవరెడ్డి, మండల కన్వీనర్ కాకి నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి తిరుపతి పార్లమెంట్ ఆధికార ప్రతినిధి సతీమణి కర్మక్రియలు

విశాలాంధ్ర-రాపూరు:స్థానికులు టిడిపి పార్టీ తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ సతీమణి రామలక్ష్మి పెద్దకర్మ క్రియలు గురువారం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి రాజకీయ ప్రతినిధులు, మండల టిడిపి అద్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు నల్లవడ్ల వేంకట్రమణా రెడ్డి,మండల కోఅప్షన్ సభ్యులు సయ్యద్ సాయి ద్,పచ్చిగళ్ళ రత్నం,రాపూరు టిడిపి పట్టణ అధ్యక్షులు ఏదోటి కోటినా యుడు,వైస్ ప్రెసిడెంట్ గజరా వేణు గోపాల్, మూలం రెడ్డి మధుసూధన రెడ్డి, ఏపూరు కృష్ణారెడ్డి,బోమ్మి రెడ్డి రవీంద్రారెడ్డి, తెగచర్ల సాంబ శివారెడ్డి, టిడిపి ఎస్‌సి సెల్ ఉపా ధ్యక్షులు చింతగుంట రాజా,పంగిలి పెంచలయ్య,గోవర్ధన్ రెడ్డి,మండల నాయకులు, అత్మీయులు, పెద్ద కర్మ క్రియలలో పాల్గొన్నారు.

మాసాయిపేట గంగిరెడ్డిపల్లి రోడ్డును పరిశీలించిన మన్నేటి

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని మాసాయిపేట గంగిరెడ్డిపల్లి మధ్యలో ఉన్న ప్రమాదకరమైన మలుపులను తెలియజేసిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి గురువారం పరిశీలించారు సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాసాయిపేట గంగిరెడ్డిపల్లి మధ్యలో ఉన్న రోడ్డుపై తరచు ప్రమాదాలు జరుగుతూ అనేకమంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు క్షతగాత్రులయ్యారని ఆవేదనను వ్యక్తపరిచారు.రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లను మన ఫౌండేషన్ ద్వారా తొలగిస్తానన్నారు. ఆర్ అండ్ బి రెవెన్యూ అధికారులు రోడ్డు పక్కన ఉన్న భూ యజమానులతో మాట్లాడి ఉమ్మడి సర్వే నిర్వహించి రోడ్డును వెడల్పు చేయాలని అన్నారు ఆర్ అండ్ బి అధికారులు రోడ్డును వెడల్పు చేయాలన్నారు. స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మట్లలక్ష్మయ్య, మహబూబ్‌బాషా, కాంతారావు, వెంగళరావు, గాజుల బాబు, అంకయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర-గుడ్లూరు :మండల కేంద్రంలోని గుడ్లూరు-2 గ్రామ సచివాలయం పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో పారిశుధ్య పనులను చేపట్టారు. మిట్టపాలెం ఏనుగుల దొరువు వద్ద గ్రామ సర్పంచ్ పి. శంకర్, గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు చేపిస్తున్న పనులను గురువారం గుడ్లూరు ఎంపిడిఓ వై. వెంకటేశ్వరరావు పరిశీలించి తగు చూచనలు చేశారు.ఈ కార్యక్రమం ద్వారా జంగిల్ క్లియరెన్స్ కోసం అధికారులు, నాయకులు, జేసీబీని ఉపయోగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకపోతుల రాఘవులు, టిడిపి నాయకులు పువ్వాడీ చిన్న వేణు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కీ.శే. కడియాల పిచ్చయ్య నాయుడుకు ఎమ్మెల్యే సోమిరెడ్డి నివాళి

విశాలాంధ్ర -మనుబోలు:మనుబోలు కీర్తిశేషులు స్వర్గీయ కడియాల పిచ్చయ్య నాయుడు కు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గురువారం నివాళులర్పించారు. లక్ష్మీ నరసింహ పురం గ్రామంలో గురువారం ఉత్తరక్రియలు జరిగాయి. ఈనెల 13వ తేదీ లక్ష్మీనరసింహాపురం గ్రామ సర్పంచ్ కడియాల సునీల్ నాయుడు తండ్రి గారైన పిచ్చయ్య నాయుడు శివోహంటస్వర్గస్తూ లైన్నారు ఊఅయిన సంగతి తెలిసిందే.ఈ ఉత్తర క్రియల కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ నాయకులు రాధాకృష్ణ నాయుడు. ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి. జిల్లా కార్యదర్శి సీనియర్ నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య. కనుపూరు కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ వద్దినేని మస్తాన్ నాయుడు, పిడూరు సర్పంచ్ తిక్కవరపు వెంకు రెడ్డి. తిక్కవరపు శ్రీధర్ రెడ్డి. మానుగుంట సుధాకర్ రెడ్డి. తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి మనుబోలు నీటి సంఘ అధ్యక్షులు పచ్చిపాల రామిరెడ్డి. జిల్లా రైతు కార్యదర్శి రాయపాటి కిరణ్ కుమార్. మనుబోలు అంబేద్కర్ నగర్ స్కూల్ కమిటీ చైర్మన్ పుట్టా మస్తాన్. హై స్కూల్ చైర్మన్ బండి కట్టు రవి.కాగితాలపూరు తెలుగుదేశం పార్టీ నాయకులు వెడిచర్ల రాఘవరెడ్డి వెడిచెర్ల వెంకటరమణారెడ్డి. చల్ల గిరిచిట్టిబాబు. లక్ష్మీనరసింహాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు కర్యావుల మధు నాయుడు. కర్యావుల మురళి నాయుడు. చదలవాడ కృష్ణమనాయుడు. కడియాల పవన్ నాయుడు.పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నాయకులు ఉత్తర క్రియల కార్యక్రమంలో పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి : సర్పంచ్ రమణయ్య

విశాలాంధ్ర -గుడ్లూరు : ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని తమ ఆరోగ్యం కాపాడుకోవాలని కర్లపాలెం సర్పంచ్ చాపల రమణయ్య అన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీరు నిల్వ చేరి దోమలతో జ్వరాలు వచ్చే ప్రమాదం ఉన్నందున పంచాయతీ మొత్తం సర్పంచ్ ఆధ్వర్యంలో గురువారం గ్రామం మొత్తం బ్లీచింగ్ చల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాదులు ప్రభలె ప్రమాదం ఉన్నందున ప్రజల ఆరోగ్యం కోసం పారిశుధ్యం పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.ప్రజలందరూ వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చూసించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడులో పిచ్చి కుక్క వీరంగం..పలువురికి గాయాలు

విశాలాంధ్ర -మర్రిపాడు :మండల కేంద్రం లో ఓ పిచ్చి పట్టిన కుక్క గురువారం వీరంగం సృష్టించింది. గ్రామంలోని పలు కాలనీల్లో తిరుగుతూ కనపడిన వారిపైకి ఎగబాకుతూ ఇష్ట రీతిలో రెచ్చిపోయి బీభత్సం చేసి చిన్నారులు, పెద్దలను తీవ్ర గాయాల పాలు చేసింది.ఈ కుక్క దాడిలో దాదాపు యాబై మంది గాయపడ్డట్టు తెలుస్తుంది. వైద్యం కోసం బాధితులు గాయాలతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పరుగులు తీశారు.డాక్టర్ వారికి ప్రాథమిక చికిత్స చేశారు.పిచ్చి కుక్క దాడిలో గాయాల పాలయ్యిన వారు వెంటనే ఆరోగ్య కేంద్రానికి వచ్చి వ్యాక్సిన్ వేపించుకోవాలని, నిర్లక్ష్యం చేయకూడదని ప్రజలకు డాక్టర్ గోపినాథ్ విజ్ఞప్తి చేశారు.

సుభాష్ చంద్రబోస్‌కుఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి నివాళి

విశాలాంధ్ర -కావలి :టిడిపి కార్యాలయంలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు కావలి టిడిపి కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య పోరాటం చేసిన యోధుడు స్వాతం త్ర్య ఉద్యమాన్ని మనస్ఫూర్తిగా స్వీకరించడమే కాకుండా స్వాతంత్ర్యానికి స్ఫూర్తిగా నిలిచారు. నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను అనే నినాదంతో దేశాన్ని జాగృతం చేసారన్నారు. ఆయన పోరాట పటిమకు నిదర్శనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయం తిని ఘనంగా జరుపుకుంటున్నాం అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం నాయకత్వా నికి గొప్ప ఉదాహరణ అని, దీని నుండి మనం అనేక పాఠాలు నేర్చుకోవచ్చాన్నారు. ఆయన క్రమ శిక్షణ, నిస్వార్థ, స్ఫూర్తిదాయకమైన నాయకుడన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ని ఆదర్శంగా తీసుకోవాలని, మనం నమ్మిన దానికోసం అందరికి ఉపయోగాపదేదానికోసం మనస్ఫూర్తిగా మన శాయశక్తుల ప్రయత్నించాలని, వెనకడుకు వెయ్యరాదని అన్నారు.

జనసేన పార్టీని గుర్తించిన కేంద్ర ఎన్నికల సంఘం : నేతల హర్షం

విశాలాంధ్ర -కావలి :జనసేన పార్టీకి గాజు గ్లాసును కేటాయించడం శుభ పరిణామం, కేంద్ర ఎన్నికల సంఘానికి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య. సమ్మను వెంకట సుబ్బయ్య కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కావలి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో కావలి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు సైనికులు వీర మహిళలు అధిక సంఖ్యలో వచ్చి బాన సంచాను కాల్చి, భారీ కేక్ కట్ చేసుకుని సైనికుల కేరింతం మధ్యలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఎంతో విలాసవంతమైన జీవితాన్ని వదులుకున్నారన్నారు. దశాబ్దం క్రితం ఒంటరిగా జనసేన పార్టీని స్థాపించి వందలాదిమంది వేలాదిమంది లక్షలాది మందిని తయారుచేశారన్నారు. గత సార్వత్రిక ఎన్నికలలో 21అసెంబ్లీ స్థానాలకు 21 భారతదేశ చరిత్ర అసెంబ్లీ స్థానాలను గెలుపొంది 100% స్ట్రైక్ రేట్‌తో మరియు రెండు పార్లమెంటు స్థానాలకు రెండు పార్లమెంటు స్థానాలు గెలుపొందడం 100% స్ట్రైక్ రేటుతో దూసుకుపోతుందన్నారు.ఈ తరుణంలో ఇప్పుడు కేంద్ర ఎన్నికల కార్యాలయం జనసేన పార్టీకి శాశ్వతంగా గుర్తింపు పార్టీగా రికగ్నైసేడ్ పార్టీగా గాజు గ్లాసును శాశ్వతంగా జనసేన పార్టీకి కేటాయించడంపై కొనియాడారు. ఈ కార్యక్రమంలో కావలి టౌన్ ఉపాధ్యక్షులు గాదం శెట్టి రవి పార్టీ సీనియర్ నాయకులు తోకల వెంకటేశ్వర్లు పార్టీ సీనియర్ నాయకులు పాలడుగు వెంకటేశ్వర్లు టౌను ప్రధాన కార్యదర్శి తోట చరణ్ 29వ వార్డు ఇంచార్జ్ జానీ 8వ వార్డు ఇంచార్జ్ సాజిత్16వ వార్డు ఇంచార్జ్ షేక్ జిలాని 22వ వార్డు ఇంచార్జ్ స షేక్ షమీ 39వ వార్డ్ నాయకులు ఆకుల మహేష్ 35 వార్డు నాయకులు జిల్లెల్ల కొండయ్య 36 వార్డు నాయకులు వినోద్ 28వ వార్డు నాయకులు భాస్కర్ పదో వార్డు. సురేష్ను.జాన్, నాయకులు కళ్యాణ్ శ్రీను. వీర మహిళలు షేక్ గౌసిన. జ్యోతి. భవాని. యువ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను కలిసిన అళహరి సుధాకర్

విశాలాంధ్ర-కావలి : మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ ని జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జ్ అళహరి సుధాకర్ మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ విజయ్ కుమార్ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఈ మధ్యనే వారు మాల కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ భద్రత తీసుకున్న సంగతి తెలిసిందే. వీరిని కలిసి కావలి నియోజకవర్గంలో ఉన్న అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేని వారికి వారి కార్పొరేషన్ ద్వారా సహాయము చెయ్యమని కోరడమైనది. దానికి వారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వము త్వరలో నోటిఫికేషన్ ఇవ్వబోతుంది అని 3 విడతలలో విడుదల కాబోతుంది అని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారని నోటిఫికేషన్ విడుదల అయిన తరువాత తప్పక హెల్ప్ చేద్దామని మాట ఇవ్వడం జరి గింది. వీరితో నాకు ఉన్న సాన్నిహిత్యం వలన వీరిని కావలి నియోజకవర్గంకు ఆహ్వానించడము జరింగిందన్నారు. వారు ఫిబ్రవరి 9 వ తారీకు కావలి పార్టీ ఆఫీస్‌కు వస్తానని తెలిపారు. కావున కావలి నియోజకవర్గంలో అత్యధిక మందికి వీటిద్వారా సహకారాలు అందించాలని తద్వారా ఎక్కువమంది లబ్ధి పొందేవిధంగా నా వంతుగా ప్రయత్నం చేస్తానని తెలిపారు.

నాగులవరంలోపంచాయతీకార్యదర్శి "హల్ చల్"

విశాలాంధ్ర-బిట్రగుంట:బోగోలు మండలంలో నినాగుల వరంలో గురువారం పంచాయితీ కార్యదర్శి మార్పుడి.భాస్కరరావు హల్ చల్ చేశారు. గ్రామంలోని పలువురి వద్ద ఇంటిపన్ను వసూళ్ల విషయంలో వేలరూపాయలు డిమాండ్ చేశారు. ఇచ్చిన ఇంటి పన్ను రసీదుకు తీసుకున్న మొత్తానికి పొంతన ఉండడం లేదన్నారు. తాగి కార్యాల యానికి వస్తున్నాడని నిలదీసినగ్రామస్తులు, తెలుగుదేశంనాయకులతో వాగ్వివాదానికిదిగి, తనజీతం 1,16,000, తనకొడుకునెలకు నాలుగు లక్షలు పంపుతాడు. నేను చేసేదిఇంతే మీచేతనయింది చేసుకోమంటూ కేకలు వేశాడు. అవసరమైతే విధులలో ఉన్నఒక ప్రభుత్వ ఉద్యోగి విధులకు భంగం కలిగించారని అట్రాసిటీ కేసులు పెడతానన్నాడని గ్రామస్తులు ఆరోపించారు. గురువారం నాగులవరంకార్యదర్శి వీడి యోలు హల్ చల్ చేశాయి. విషయాన్ని తెలుసుకు నేందుకు వెళ్లిన మీడియా వారిపైకూడా కేసులు పెడతానని బెదిరించినట్లు తెలిసింది. ఈవిషయమై ఇఓపిఆర్డి నయూమ్ ప్రాథమిక విచారణ జరిపినట్లు తెలిసింది.

పశువుల ఉత్పాదకతను పెంచే లక్ష్యం

జట్లకొండూరు వైద్య శిబిరంలో 245 పశువులు, కోళ్లకు చికిత్స

విశాలాంధ్ర-మనుబోలు : రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ప్రతిష్టాత్మకంగా ముందుస్తు ప్రణాళిక ప్రకారం రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా. గురవారెడ్డి తెలిపారు. ఈ శిబిరాలను రైతులు ఉపయోగించుకోవాలన్నారు. రైతుల సౌకర్యం కోసం పశువులకు ఉచిత వైద్య పరీక్షలు మందుల సరఫరాతో గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను గురువారం జట్లకొండూరులో జరుగగా సందర్శించారు. పశు ఆరోగ్య నిర్వహణకు రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించి, పశు వ్యాధుల వ్యాప్తిని నివారించడానికి వ్యాధి నిరోధక టీకాలతో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.శిబిరంలో భాగంగా మొత్తం 245 పశువులు, కోళ్లకు పరీక్షలు, చికిత్స చేశారు. 21 గేదెలు, ఆవులకు చూడి పరీక్షలు నిర్వహించి పునరుత్పత్తి సమస్యలున్న రెండు పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స చేశారన్నారు. 62 దూడలకు,74 పెద్ద పశువులకు నట్టల నివారణ మందులు (డీ వార్మింగ్) తాగించారు. పశుఉత్పాదకతను పెంచుకోవాలని రైతు లకు మడమనూరు పశువైద్య అధికారి డా. మహమ్మద్ షరీఫ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కనుపూరు కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ వెండోటి భాస్కర్ రెడ్డి, స్థానిక రైతులు, పశువైద్య సిబ్బంది షేక్ శంసద్, ఇమామ్ భాషా, కల్యాణి, కామాక్షమ్మ, పవన్, సుధాకర్, మస్తానయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్‌లకు గాయాలు

విశాలాంధ్ర -మర్రిపాడు : మండల కేంద్రం లోని ఫైర్ స్టేషన్ సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఎస్ ఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాలు మేరకు రోడ్డు ప్రక్కన ఆటో ను నిలుపుకొని నిద్రిస్తున్న ఇద్దరు డ్రైవర్ లను దొడ్ల డైరీ మిల్క్ లారీ ఢీ కొట్టగా డ్రైవర్ లకు తీవ్ర గాయల పాలయ్యారు.వారిని వెంటనే 108ద్వారా చికిత్స నిమిత్తం బద్వేల్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ ఐ శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -కావలి : కావలి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆధ్వ ర్యంలో రాష్ట్ర మంత్రి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.కేక్ కట్ చేసి సంబరాల్లో పాల్గొన్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకల్లో భారీగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.